గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 04-10-2022

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-10-04 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2022-10-05 | 2022-10-06 | 2022-10-07 | 2022-10-08 | 2022-10-09 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 2.0 | 10.0 | 11.0 | 28.0 | 25.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.8 | 32.5 | 32.1 | 31.8 | 31.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.2 | 24.5 | 24.4 | 24.1 | 23.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 91 | 88 | 87 | 90 | 91 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 73 | 75 | 78 | 79 | 80 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 12.0 | 10.0 | 10.0 | 10.0 | 12.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 210 | 240 | 150 | 100 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 31-33 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగలో కాండం కుళ్ళు ఆశించవచ్చు. నివారణగా కార్బండిజెం 1 గ్రా. (లేక) హెక్సాకొనజోల్ 2 మి.లీ. / లీ. నీటికి. చొ.న కలిపి కాండం తడిచేల పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం ఆకాశం మేఘావృతమై వుండి వర్ష సూచన ఉన్నందున వరి కోతలు కోసిన రైతులు కళ్లాలపై వున్న ధాన్యాన్ని తడవకుండా ప్లాస్టిక్ షీట్లతో కప్పి భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం ఆలస్యంగా విత్తిన వేరుశనగలో ఆకు మచ్చ తెగులు మరియు కాండం కుళ్ళు ఆశించేందుకు అనుకూలం. నివారణగా వర్షం లేని రోజున, ఎకరాకు మ్యాంకొజెబ్ 400 గ్రా. మరియు కార్బండిజెం 200 గ్రా. (లేదా) హెక్సాకొనజోల్ 400 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి ఒకసారి తరువాత 15 రోజుల వ్యవధితో మరోసారి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వరిలో ఎలుకుల బెడద ఎక్కువగా ఉన్నచోట్ల రైతులు విషపు ఎరలను బొరియల్లో ఉంచాలి. ఎరలను బ్రోమోడయలిన్ 2% + 96% వడ్లు + 2% నూనె కలిపి తయారు చేసుకోవాలి. ఈ ఎరలను 10 నుంచి 15 గ్రా. చొ.న బొరియల్లో వుంచి పక్షం వ్యవధిలో మళ్ళీ రెండవసారి వాడాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుత వాతావరణం మినుము మరియు పెసరలో ఆకుమచ్చ మరియు బూడిద తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా మ్యాంకోజెబ్ 2.5 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) కార్బండిజెం 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • మామిడిలో ఆంత్రాక్నోస్ ఆకు మచ్చ తెగులు, బ్లాక్ బ్యాండ్ తెగులు మరియు బంక తెగులు అధికంగా ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా కొమ్మ కత్తిరింపులు చేపట్టి ఏదేని కాపర్ శిలీంధ్ర నాశిని మందును 1% బోర్డో మిశ్రమంతో కలిపి వేసుకోవాలి. |
| వంకాయలు | • ప్రస్తుతం కూరగాయ పంటలలో ఆకు తినే పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| బొప్పాయి | • ప్రస్తుతం బొప్పాయిలో ఆకు ముడుత ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా డైఫెంతియురాన్ 1.2 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |